## జూలై ఎగుమతుల్లో 7 శాతం వృద్ధి

ఎగుమతుల రంగం రెండు నెలల క్షీణతకు స్వస్తి పలికింది. జూలైలో ఎగుమతులు 7.29 శాతం వృద్ధితో 3,724 కోట్ల డాలర్లుగా (రూ.3.24 లక్షల కోట్లు) నమోదయ్యాయి. ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, వజ్రాభరణాలు, ఫార్మా, కెమికల్స్ రంగాలు ఈ వృద్ధికి ఊతం ఇచ్చాయి. అదే సమయంలో వాణిజ్య లోటు మాత్రం 8 నెలల గరిష్ఠ స్థాయి 2,735 కోట్ల డాలర్లకు (రూ.2.38 లక్షల కోట్లు) దూసుకుపోయింది. గత ఏడాది నవంబరులో నమోదైన వాణిజ్య లోటు 3,177 కోట్ల డాలర్ల (రూ.2.76 లక్షల కోట్లు) తర్వాత నమోదైన గరిష్ఠ స్థాయి ఇదే. గురువారం వాణిజ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం దిగుమతులు 8.6% వృద్ధితో 6,459 కోట్ల డాలర్లకు (రూ.5.62 లక్షల కోట్లు) చేరాయి.


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 శనివారం 16 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## కిశ్త్‌వాడ్‌లో 60కు చేరిన మృతులు

- 69 మంది ఇప్పటికీ గల్లంతు
- బాధితులను ఆదుకుంటాం: ప్రధాని
- రెండోరోజూ యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు
- మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం



## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత

- ఆగస్టు 8వ తేదీన తలకు తగిలిన గాయంతో ఆస్పత్రిలో చేరిక
- గణేశన్ భౌతికాయాన్ని రాజకీయ నాయకులు, బంధువులు సందర్శనార్థం నేడు ఆయన ఇంటివద్ద ఉంచనున్నారు.
- బీజేపీకి జాతీయ స్థాయిలో వైస్ ప్రెసిడెంట్‌గా కూడా సేవలందించారు.

# నదీ జలాలపై రాజీ లేదు




**రాష్ట్రానికి రావాల్సిన వాటాలు సాధించుకుంటాం**

**గత ప్రభుత్వంలో కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్ల వృథా**

- ఇప్పుడు సెంటిమెంట్‌ను రగిల్చి.. విష ప్రచారం
- 2047 నాటికి గేమ్‌ఛేంజర్ కావడమే లక్ష్యం
- అగ్రగామిగా తెలంగాణ.. ఇదే మా విజన్
- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో సీఎం రేవంత్‌రెడ్డి
- గోల్కొండ కోటపై జాతీయ జెండా ఆవిష్కరణ

సూర్య హైదరాబాద్

"కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా కోసం రాజీ పడబోం. ఎవరి బెదిరింపులకూ లొంగేది లేదు. తెలంగాణ భూములు సస్యశ్యామలమయ్యాకే.. మరొకరికి నీళ్లు ఇవ్వడం గురించి ఆలోచిస్తాం. నెహ్రూ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరామసాగర్‌లతోనే రాష్ట్రానికి నీళ్లు అందుతున్నాయి. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసింది. ఆ ప్రభుత్వ హయాంలోనే కట్టడం, కూలడం రెండూ అయ్యాయి. అంత డబ్బును వృథా చేసి.. ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్‌ను రగిలించేందర్నికు విష ప్రచారం చేస్తున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా.. రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాలు సాధిస్తాం. తెలంగాణ మాగాణాల చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో సీఎం ప్రసంగించారు. "గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా - మిగతా 2లో



## నైరుతి కాదు.. సైరుతి

- నాడు లోటు.. నేడు 10% అధిక వర్షపాతం
- ఐదు జిల్లాల్లో అత్యధికం, ఏడు జిల్లాల్లో అధికం
- మిగిలిన 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం
- ఇంకా ఏడు జిల్లాల్లో ఇప్పటికీ లోటు వర్షపాతం
- నెలాఖరుకల్లా సంతృప్తికర స్థాయికి వర్షపాత గణాంకాలు

సూర్య హైదరాబాద్

నైరుతి వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయి. సీజన్ ప్రారంభం నుంచి రెండు నెలల పాటు నెలకొన్న వర్షాభావ పరిస్థితులు ఇప్పుడిప్పుడే గాడిన పడుతున్నాయి. వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటివరకు ఉన్న లోటు వర్షపాతం నుంచి క్రమంగా సాధారణ స్థాయికి గణాంకాలు పరుగులు పెడుతున్నాయి. తాజా సీజన్‌లో ఈనెల 15వ తేదీ నాటికి రాష్ట్రంలో సగటున 46.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 50.92 - మిగతా 2లో



## రోహింగ్యాలు గోబ్యాక్' ఉద్యమాన్ని చేపడతాం

- తిరంగా ర్యాలీలో కేంద్ర మంత్రి బండి సంజయ్
- తమ పార్టీకి మార్వాడీల మద్దతు ఉండటంతోనే కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, కమ్యూనిస్టు పార్టీలు ఏకమై మార్వాడీలు గోబ్యాక్ నినాదాన్ని పుట్టిస్తున్నాయి



## దేశానికి రక్షణగా.. మిషన్ సుదర్శన్ చక్ర

- వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది
- ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా
- ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉంది
- దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోంది
- మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం
- జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు.. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు

4లో

## భూముల రేట్ల పెంపుపై తుది కసరత్తు

- కోర్ అర్బన్ ఏరియాలో చకచకా ఏర్పాట్లు
- కలెక్టరేట్లలో సమావేశమైన రివిజన్ కమిటీలు
- 38 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల పరిధిలో ప్రస్తుతానికి పెంపు
- స్థానిక ఎన్నికల తర్వాతే గ్రామీణ ప్రాంతాల్లో సవరణ



## మీ పెట్టుబడికి మాదీ భరోసా

- స్థానిక పెట్టుబడిదారులనూ ప్రోత్సహిస్తున్నాం
- పాలసీల్లో పారదర్శకత ఉంటేనే అభివృద్ధి సాధ్యం
- నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న ముఖ్యమంత్రిని
- సంపద దోచి విదేశాలకు తరలించాలన్న కోరిక లేదు
- సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టికరణ
- హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభం

సూర్య హైదరాబాద్

రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడులకు పూర్తి రక్షణ కల్పించే బాధ్యత తన ప్రభుత్వానిదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు. స్వదేశీ పెట్టుబడిదారులను నిర్లక్ష్యం చేస్తున్నామని కొందరు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేశ దేశాలు తిరిగి పెట్టుబడులు తెస్తున్న తాము.. మనదేశంలోని పెట్టుబడిదారులను ఎందుకు ప్రోత్సహించం అని ప్రశ్నించారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో మూడు రోజులపాటు నిర్వహించనున్న క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షోను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'ప్రభుత్వాలు తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. అప్పుడే పెట్టుబడులు వచ్చి అభివృద్ధి దానంతట అదే వేగంగా జరుగుతుంది. - మిగతా 2లో



# నదీ జలాలపై రాజీ లేదు

-మొదటిపేజీ తరువాయి

నిలిచింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్‌ల వంటి మహనీయులు అందించిన స్ఫూర్తితో.. తెలంగాణను ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. రాష్ట్రాన్ని 20 నెలల్లోనే దేశానికి రోల్‌మోడల్‌గా నిలబెట్టాం. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. రూ.13 వేల కోట్లతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. రేషన్ కార్డుల కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే.. ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. జులై 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం.

**రుణమాఫీలో కొత్త చరిత్ర రాశాం**

గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70,11,184 మంది రైతులకు ఈ సాయం అందించాం. సన్న ధాన్యంపై క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1.13 లక్షల కోట్లు ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం.

**ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం మనదే**

స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకుని కేంద్రానికి పంపాం. వీటిపై సత్వరం నిర్ణయం తీసుకోవాలని.. కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నా. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే'గా జరుపుకోవాలని నిర్ణయించాం. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 నుంచి రూ. 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో రూ.2,700 కోట్లతో నయా ఉస్మానియా ఆసుపత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం.

**మహిళలు, యువత పురోగతి కోసం**

కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద.. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. తద్వారా వారికి రూ.6,790 కోట్లు ఆదా అయింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్లను దాటడం మా విజయాల్లో మరో మైలురాయి. రాష్ట్రంలో మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా రూ.46,689 కోట్లు సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గత పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. దాన్ని ఛేదించాం. డ్రగ్స్ నియంత్రణలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలు తెలంగాణ యువత భవిష్యత్‌కు బాసటగా నిలవబోతున్నాయి.

**తెలంగాణ రైజింగ్ నినాదంతో..**

మన బలం హైదరాబాద్. దీనికి మరింత బ్రాండింగ్ చేసే కృషిలో భాగంగా ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యమిచ్చాం. ఆ సందర్భంగా మన చారిత్రక కట్టడాలను, వారసత్వ సంపదను ప్రపంచ దేశాలకు చూపించే అవకాశం కలిగింది. గత ఏడాది హైదరాబాద్‌లో వరల్డ్ గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు, బయో ఆసియా సదస్సు, గ్లోబల్ రైస్ సమ్మిట్, భారత్ సమ్మిట్–2025లను నిర్వహించాం. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీని ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోతున్నాం. తెలంగాణ రైజింగ్ 2047 నినాదంతో ప్రపంచంలోనే తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దే విజన్ మాది. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే 'గేమ్ ఛేంజర్' పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్నదే మా సంకల్పం. రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేసే ప్రణాళికలతో ముందుకెళ్తున్నాం. వరదలతో అతలాకుతలమవుతున్న హైదరాబాద్‌ను.. స్వచ్ఛమైన, సుందరమైన నగరంగా మార్చే సంకల్పాన్ని ఈ విజన్ ఆవిష్కరిస్తుంది. చెరువుల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలను నిరోధించేందుకు హైడ్రాను తీసుకువచ్చాం. హైడ్రా ఇప్పటి వరకు 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. రూ.30 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. మేం అధికారం చేపట్టే నాటికి గత పాలకులు మాకు రూ.8,21,651 కోట్ల అప్పులు, బకాయిలు మిగిల్చి వెళ్లారు. వీటికి మా 20 నెలల పాలనలో రూ.2,20,676 కోట్లు చెల్లించాం. మాకు విల్, విజన్ ఉన్నాయి. మీ అందరి సహకారం, ఆశీర్వాదం అవసరం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**1,200 మంది కళాకారులతో సీఎంకు స్వాగతం**

రాష్ట్రవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేసి.. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గోల్కొండ కోటకు చేరుకున్నారు. సీఎంకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. కోట గుమ్మం వద్ద ముఖ్యమంత్రికి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. సీఎం వేదికపైకి చేరుకునే క్రమంలో.. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సుమారు 1200 మంది కళాకారులు 31 కళారూపాల ప్రదర్శనతో స్వాగతం పలికారు. కోటలోని రాణిమహల్ ప్రాంగణంలో సీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రసంగం అనంతరం ముఖ్యమంత్రి.. పలువురు ప్రముఖులను పలకరించారు. చిన్నారులతో ముచ్చటించి.. కరచాలనాలతో అభినందించారు. గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నగదు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, పలు శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూముల రేట్ల పెంపుపై తుది కసరత్తు

హైదరాబాద్

రాష్ట్రంలో భూముల విలువ సవరణ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. వీలైనంత త్వరగా భూముల ప్రభుత్వ విలువను సవరించే దిశలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తుది కసరత్తు ప్రారంభించింది. సవరణ ప్రక్రియకు ఇటీవల జరిగిన రెవెన్యూ శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో రాష్ట్రంలోని కోర్ అర్బన్ రీజియన్‌లో భూముల విలువను సవరించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ ద్వారా వారం రోజుల్లోపు పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు సిద్ధమవుతాయని, అనంతరం జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అనుమతి తీసుకుని ఈ నెలాఖరులో లేదంటే సెప్టెంబర్ 1వ తేదీ నుంచి కోర్ అర్బన్ రీజియన్‌లో కొత్త విలువను అమల్లోకి తెస్తారని తెలుస్తోంది.



**రాష్ట్రమంతా స్థానిక ఎన్నికల తర్వాతే..**

భూముల సవరణ ప్రక్రియను ప్రస్తుతానికి కోర్ అర్బన్ ప్రాంతంలోనే అమలు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన తర్వాత రాష్ట్రమంతా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఔటర్ రింగురోడ్డుకు అటు, ఇటుగా పట్టణీకరణ అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లోని 38 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో తుది కసరత్తును రిజిస్ట్రేషన్ల శాఖ ప్రారంభించింది. కోర్ అర్బన్ పరిధిలోనికి వచ్చే ప్రాంతాల్లో ప్రత్యేక సవరణ ప్రక్రియను చేపట్టేందుకు రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు ఈ నెల 13న జీఓ నంబర్ 90 జారీ చేశారు.

ఓఆర్‌ఆర్‌కు ఇరువైపులా ఉన్న జీహెచ్ఎంసీ, కంటోన్మెంట్‌తో పాటు 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో సెంట్రల్ వాల్యుయేషన్ అడ్వైజరీ కమిటీ (సీవీఏసీ) సిఫారసు మేరకు తెలంగాణ మార్కెట్ విలువల సవరణ నిబంధనలు, 1998 ప్రకారం ఈ ప్రక్రియ అమలవుతుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ జీఓ మేరకు గతంలో భూముల విలువల సవరణ కోసం రూపొందించిన మార్గదర్శకాలతో డీఐజీలు, హైదరాబాద్, హైదరాబాద్ (సౌత్), రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని జిల్లా రిజిస్ట్రార్లు, సబ్‌రిజిస్ట్రార్లకు ప్రత్యేక ఉత్తర్వులు కూడా పంపారు.

**రివిజన్ కమిటీల భేటీ..**

ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని అన్ని జిల్లాల్లో శుక్రవారం జిల్లా స్థాయి రివిజన్ కమిటీలు సమావేశమయ్యాయి. తాజా ఉత్తర్వుల ప్రకారం ఏ ప్రాంతంలో ఏ మేరకు వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తుల విలువలను పెంచాలనే ప్రతిపాదనలపై చర్చించాయి. గతంలోనే సబ్‌రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్ల స్థాయిలో రూపొందించిన ఈ సవరణ ప్రతిపాదనలను జిల్లా రివిజన్ కమిటీ ఛైర్మన్ హోదాలో ఆయా జిల్లాల కలెక్టర్లకు అందజేశారు. ఈ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం కలెక్టర్లు తుది ప్రతిపాదనలను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు సమర్పించనున్నారు. ఈ తుది ప్రతిపాదనలను కేబినెట్ ముందుంచి అనుమతి తీసుకున్న అనంతరం కొత్త విలువలు అమల్లోకి రానున్నాయి.

# గ్రామాల్లో యూరియా కష్టాలు

మెదక్ : పంటల సాగు ప్రారంభం నుంచే రైతులు ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల సహకార కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు ప్రతి రోజు భారీగా సంఖ్యలో బారులు తీరుతున్నారు. నంగునూరు మండలంలో గత వానాకాలంలో 25,878 ఎకరాల్లో సాగు చేయగా, అప్పట్లో 2600 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయ్యింది. కానీ, ఈసారి 25,750 ఎకరాలకు సాగు అంచనా వేసి, 1800 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అయితే, ఇప్పటివరకు కేవలం 1100 మెట్రిక్ టన్నులు మాత్రమే నంగునూరు మండల కేంద్రానికి సరఫరా అయ్యింది.యూరియా సరఫరాలో ఎంత జాప్యం జరుగుతోందో స్పష్టమవుతోంది. రైతులకు సరిపడా యూరియాను సకాలంలో అందించకుండా, నిబంధనలతో ఇబ్బందులకు గురిచేయడంపై రైతులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నంగునూరు మండలంలో రైతులు యూరియా కోసం పడుతున్న పాట్లు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. గతంలో యూరియా పంపిణీ ఇంతటి గందరగోళానికి దారితీయలేదని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. నాటి కేసీఆర్ ప్రభుత్వం రైతుల అవసరాలను గుర్తించి, యూరియాను నేరుగా ఇంటికే సరఫరా చేసేదని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీలో ప్రభుత్వం ఓటీపీ విధానం మాకు తలనొప్పిగా మారింది. బస్తాలు మాకు నేరుగా ఇవ్వకుండా, ఓటీపీ విధానం ద్వారా ఇస్తున్నారు. ఒక్కరికి సుమారు 20 నిమిషాల సమయం పడుతుంది. చాలా సందర్భాల్లో సర్వర్ పనిచేయకపోవడం వల్ల గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుంది. ఓటిపి విధానం తక్షణమే రద్దు చేయాలి. పిల్లి కలవ్వ, రైతు, కోనాయిపల్లి. గడిచిన 10 సంవత్సరాలలో పొలం పనులు వదిలి ఎరువుల కోసం పరుగులు పెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఏ ఇబ్బంది లేకుండా సకాలంలో యూరియా దొరికేది, అందుకే పంటలు కూడా మంచిగ పండేవి. యూరియా మస్తుగ దొరికేది. ఇప్పుడు ఎరువుల కోసం ఎంత తిరిగినా దొరకతలేవు. నాటి ప్రభుత్వం మంచిగ చేసేది, ఇప్పుడైతే మమ్మల్ని మస్తు బాధ పెడుతున్నారు. యూరియా దళారులకు చేరొద్దని ఉద్దేశంతో ఓటీపీ విధానం ప్రభుత్వం అమలు చేసింది. ఈసారి అగ్రికల్చర్ కి మాత్రమే 1800 మెట్రిక్ టన్నుల యూరియా నివేదిక పంపించాం. మండలంలో ప్రస్తుతానికి వరి 18,500 ఎకరాల్లో సాగు చేశారు. రైతులు యూరియా వినియోగంపై స్పష్టమైన సమాచారం

## మీ పెట్టుబడికి మాదీ భరోసా

-మొదటిపేజీ తరువాయి

గతంలో పాలించినవారు పాలసీ పెరాలసిస్ లేకుండా చూడడం వల్లనే నేడు మన హైదరాబాద్ నగరం ప్రపంచంతో పోటీ పడగలుగుతోంది. మీరు అపోహలకు లోబడితే అది అంతిమంగా రాష్ట్రానికి, దేశానికి కూడా నష్టాన్ని కలిగిస్తుంది. పోటీ పడండి, పాలసీలు అడగండి, అభివృద్ధి ఎలా చేయాలో సూచనలు ఇవ్వండి. మీ అనుభవాన్ని మాతో పంచుకోండి'అని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

**ఎయిర్‌పోర్టులు పెరిగితే మరింత అభివృద్ధి**

గత పాలకులు కాళేశ్వరం కార్పొరేషన్ పేరుమీద 11.5 శాతం వడ్డీకి రూ.1 లక్ష కోట్ల అప్పు తెస్తే.. తాను 50 సార్లు ప్రధానమంత్రిని కలిసి రుణ పునర్వ్యవస్థీకరణ చేయించి, వడ్డీని 7.5 శాతానికి తగ్గించానని సీఎం తెలిపారు. 'తెలంగాణలో ఒక్కటే ఎయిర్‌పోర్టు ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆరేడు ఉన్నాయి. మహారాష్ట్రలో 40 ఉన్నాయి. తెలంగాణకు అదనంగా వరంగల్‌లో ఒకటి, ఆదిలాబాద్‌లో మరొక ఎయిర్‌పోర్టుకు అనుమతులు తెచ్చాం. ఎయిర్‌పోర్టులు వస్తే రెండు, మూడోస్థాయి నగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి. పారిశ్రామికాభివృద్ధి జరిగితే ప్రజల, ప్రభుత్వాల ఆదాయాలు పెరుగుతాయి. ఆటోమొబైల్ ఇండస్ట్రీని మన రాష్ట్రానికి ఆహ్వానిస్తే పోర్ట్ ఎంతదూరం ఉందని అడుగుతున్నారు. ఔటర్ రింగురోడ్డు 160 కిలోమీటర్ల నిర్మాణం జరిగితే రాష్ట్ర ఆదాయం రూ.3 లక్షల కోట్లకు చేరింది. అందుకే 360 కిలోమీటర్ల రీజినల్ రింగు రోడ్డు కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నాం. రీజినల్ రింగురోడ్డుతోపాటు రీజినల్ రింగ్‌రైల్, ఫ్యూచర్‌సిటీ టు అమరావతి, బందర్ పోర్ట్ లైన్ ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే కనెక్టివిటీ ఏర్పా టు చేసి ఇరువైపులా పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని కేంద్రం ముందు ప్రతిపాదన పెట్టాం'అని వివరించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.జయదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్రాంతికిరణ్‌రెడ్డి, కన్వీనర్ కుర్ర శ్రీనాథ్, కో కన్వీనర్ అరవింద్‌రావు, జాతీయ అధ్యక్షుడు రాంరెడ్డి, క్రెడాయ్ తెలంగాణ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నేను మిడిల్ క్లాస్ సీఎంను**

తమ ప్రభుత్వం రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు ఎంతో కృషి చేస్తోందని సీఎం తెలిపారు. 'నేను సగటు మధ్యతరగతి ఆలోచన ఉన్న ముఖ్యమంత్రిని. సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించుకుపోవాలన్న ఆలోచన నాకు లేదు'అని స్పష్టంచేశారు. ప్రయాణికులు అధికంగా ఉండే మార్గాల్లోనే మెట్రో రైల్ విస్తరణ ఉంటుందని తేల్చి చెప్పారు. 'హైటెక్ సిటీ పక్కన చెరువులు, అడవులే అధికం. ఇక్కడ మెట్రో రైల్ ఎవరు ఎక్కుతారు? అందుకే నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఒవైసీ హాస్పిటల్, చాంద్రాయణగుట్ట, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కొత్త హైకోర్టు, శంషాబాద్ నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రో రీడిజైన్ చేశాం. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు, కూకట్‌పల్లి, బీహెచ్ఈఎల్, పటాన్‌చెరు దాటి మెట్రోను పొడిగించాలి. మెట్రోకి, మూసీ ప్రక్షాళనకు, ఎలివేటెడ్ కారిడార్స్‌కు అనుమతులతోపాటు నిధులు ఇవ్వాల్సింది కేంద్ర ప్రభుత్వమే. కేంద్రం నుంచి మేం తెచ్చిన అనుమతుల జాబితాను అసెంబ్లీలో పెడతాం'అని సీఎం తెలిపారు.

## రోహింగ్యాలు గోబ్యాక్' ఉద్యమాన్ని చేపడతాం

యూసుఫ్‌గూడ

తెలంగాణలో భాజపా బలపడుతోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తమ పార్టీకి మార్వాడీల మద్దతు ఉండటంతోనే కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, కమ్యూనిస్టు పార్టీలు ఏకమై మార్వాడీలు గోబ్యాక్ నినాదాన్ని పుట్టిస్తున్నాయని ఆరోపించారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జూబ్లీహిల్స్‌లో తిరంగా ర్యాలీ నిర్వహించారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుతో కలిసి బండి సంజయ్ జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 'అనేక మంది రోహింగ్యాలు నగరానికి అక్రమంగా వచ్చారని, హైదరాబాద్‌ను ఐఎస్ఐ అడ్డాగా మార్చారని వివిధ రిపోర్టులు చెబుతున్నా కాంగ్రెస్, భారాసలు వారిని పెంచి పోషిస్తున్నాయి. భాజపా ఆధ్వర్యంలో రోహింగ్యాలు గోబ్యాక్ అంటూ ఉద్యమాన్ని చేపడతాం. ఓటర్లను తొలగిస్తున్నారని రాహుల్‌గాంధీ అసత్య ఆరోపణలు చేస్తున్నారు. పాతబస్తీలోని ఒక ఇంట్లో ఏకంగా 300 ఓట్లు ఉన్నాయి. వాటిని తొలగించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే' అని సంజయ్ పేర్కొన్నారు.

**భారత్ విశ్వగురువుగా ఎదుగుతోందనే అక్కసు**

ఈనాడు, హైదరాబాద్: భారతదేశం ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక శక్తిగా ఎదుగుతూ విశ్వగురువుగా మారుతోందన్న అక్కసుతోనే అమెరికా మనపై టారిఫ్‌లు పెంచుతోందని, అయినా మోదీ నాయకత్వంలో భవిష్యత్తులో భారతదేశం విశ్వగురువుగా మారడం ఖాయమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామచందర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, భారాసలకు రాజ్యాంగంపై నమ్మకం లేదని విమర్శించారు.

## నైరుతి కాదు.. సైరుతి

-మొదటిపేజీ తరువాయి

సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ వర్షపాతం కంటే 10 శాతం అధికంగా నమోదైంది. గతవారం వరకు వర్షపాతం దాదాపు 30 శాతం వరకు లోటు నమోదు కాగా... వారం రోజులుగా రుతుపవనాలు అత్యంత చురుగ్గా కదలడం, మరోవైపు వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలతో సాగుకు అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. వాయవ్య బంగాళాఖాతం ప్రాంతంలో కొనసాగుతున్న అల్పపీడనం.. దక్షిణ ఒడిశా, దానికి అనుకొని ఉన్న ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతానికి విస్తరించింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉంది. మరోవైపు బికనీర్, కోట, సియోని, రాయపూర్ మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రెండు రోజులు చాలాచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది. శనివారం దక్షిణ ప్రాంత జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు, ఒకట్రెండు చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కూడా నమోదు కావొచ్చని వాతావరణ శాఖ వివరించింది. నెలాఖరు వరకు వానలు : రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల కదలికలు ప్రస్తుతం అత్యంత చురుగ్గా ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. సీజన్ ప్రారంభ సమయంతో పోలిస్తే ప్రస్తుతం బంగాళాఖాతంలో కూడా వర్షాలకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో ఈ నెలాఖరు వరకు వివిధ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయంటున్నారు. నెలాఖరు కల్లా రాష్ట్రంలో నైరుతి సీజన్‌లో కురవాల్సిన సాధారణ వర్షపాతానికి గణాంకాలు చేరుకుంటాయని, ఆ తర్వాత వర్షాలు అదనంగా భావించొచ్చని అధికారులు అభిప్రాయపడుతున్నారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలతో రాష్ట్రంలో లోటు ప్రభావం చాలావరకు తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాల్లో అత్యధిక వర్షాలు నమోదు కాగా... ఏడు జిల్లాల్లో అధికం, 14 జిల్లాల్లో సాధారణ వర్షాలు కురిశాయి. మరో ఏడు జిల్లాల్లో లోటు వర్షపాతం ఉంది. మండలాల వారీగా వర్షాల తీరును పరిశీలిస్తే... 90 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదు కాగా, 185 మండలాల్లో అధిక వర్షపాతం, 255 మండలాల్లో సాధారణ వర్షపాతం, 91 మండలాల్లో లోటు వర్షపాతం ఉన్నట్టు రాష్ట్ర ప్రణాళిక శాఖ నివేదిక చెబుతోంది. లోటు వర్షపాతం ఉన్న జిల్లాలు: ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి. ఈ జిల్లాల్లో ఇప్పటివరకు నమోదు కావాల్సిన సాధారణ వర్షపాతం 10 శాతానికి పైబడి తక్కువ వర్షాలు నమోదయ్యాయి. సాధారణ వర్షపాతం నమోదైన జిల్లాలు: కుమురంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, హనుమకొండ, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జనగామ, మేడ్చల్%–%మల్కాజిగిరి, ఖమ్మం, ములుగు. ఈ జిల్లాల్లో వర్షపాతం సాధారణం కంటే దాదాపు 20 శాతం వరకు అదనపు వర్షాలు కురిశాయి.

# హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఎక్కువ కాదు, తక్కువ కాదు

మన రాజ్యాంగం ప్రకారం, హైకోర్టు కంటే సుప్రీంకోర్టు ఉన్నతమైనది కాదు, అలా అని తక్కువ కూడా కాదని సీజేఐ బీఆర్? గవాయ్? పేర్కొన్నారు. కనుక ఒక న్యాయమూర్తి పదవికి, నిర్దిష్ట వ్యక్తి పేరు సిఫార్సు చేయమని హైకోర్టు కొలీజియంను, సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదని ఆయన స్పష్టం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ గవాయ్ పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎస్‌సీబీఏ అధ్యక్షుడు వికాస్ సింగ్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులను, హైకోర్టు న్యాయమూర్తుల పదవి కోసం పరిగణించాలని విజ్ఞప్తి చేశారు. నిజానికి సదరు న్యాయవాదులు హైకోర్టుల్లో ప్రాక్టీస్ చేయకపోయినప్పటికీ, వారిని న్యాయమూర్తుల పదవికి పరిగణించాలని కోరారు.



**అలా సిఫార్స్ చేయలేం!**

దీనిపై స్పందించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్? గవాయ్?, "ఫలానా వ్యక్తి పేరును న్యాయమూర్తి పదవికి సిఫార్స్ చేయమని హైకోర్టు కొలీజియంను సుప్రీంకోర్టు కొలీజియం ఆదేశించలేదు. ఎందుకంటే, రాజ్యాంగం ప్రకారం, సుప్రీంకోర్టు– హైకోర్టు కంటే ఉన్నతమైన న్యాయస్థానం కాదు. అలా అని తక్కువ కూడా కాదు. అందువల్ల న్యాయమూర్తుల నియామకంపై హైకోర్టు కొలీజియమే మొదటగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. వారు సిఫార్సు చేసిన పేర్లనే మేము పరిగణిస్తాం. అందులో సరైన అర్హత కలిగిన వారి పేర్లను సూచించమని చెబుతాం. వారు అన్నీ పరిశీలించి న్యాయమూర్తి పదవికి అర్హులైన వారి పేర్లను సుప్రీంకోర్టుకు పంపుతారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి సంజీవ్? ఖన్నా , తన హయాంలో సుప్రీంకోర్టు కొలీజియం అభ్యర్థులతో నేరుగా సంభాషించే పద్ధతిని ప్రారంభించారు. అది నిజంగా చాలా మంచి ఫలితాలను ఇచ్చింది. 10–15 నిమిషాలు లేదా అరగంట పాటు అభ్యర్థులతో సంభాషించిన తరువాత, వారిలో న్యాయమూర్తి పదవికి ఎవరు అర్హులో తెలుసుకోవడానికి, వారు సమాజానికి ఎంత మేరకు తోడ్పడతారో అంచనా వేయడానికి వీలవుతుంది" అని స్పష్టం చేశారు.

**స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం**

ఈ సందర్భంగా 1855 నాటి ఝార?ండ్?లోని సంతాల్? (హుల్?) తిరుగుబాటు నుంచి మహారాష్ట్రలోని జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వరకు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాన్ని సీజేఐ గుర్తు చేసుకున్నారు. మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, బీఆర్ అంబేద్కర్?, మౌలానా అబుల్ కలాం ఆజాద్? మాటలను ఉటంకించారు. స్వతంత్ర పోరాటంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన ప్రజాస్వామ్య సమాజానికి పునాదిగా ఉండే స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం ఆదర్శాలను ప్రోత్సహించడం, రక్షించడం న్యాయవాదులు, న్యాయమూర్తుల బాధ్యత అని సీజేఐ బీర్? గావాయ్ అన్నారు.

# 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ?!

రాహుల్ గాంధీ ఆరోపణలు.. వాటిని తోసిపుచ్చుతూ ఎన్నికల సంఘం.. పరస్పర సవాళ్లతో దేశవ్యాప్తంగా ఓట్ల దొంగతనం అంశం తీవ్ర చర్చనీయాంగా మారింది. లోక్‌సభలో విపక్ష నేత మరింత స్వరం పెంచి 'ఈ చోరీ ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాలేదని.. చాలా చోట్ల జరిగింది" అని అంటున్నారు. ఈ తరుణంలో 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ పలు నియోజకవర్గాల్లో 'ఓట్ చోరీ' జరిగిందంటూ ఓ ప్రొఫెసర్ చేసిన పరిశోధన మళ్లీ తెరపైకి వచ్చింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అనుమానాస్పద రీతిలో అధికార పార్టీ కొన్ని సీట్లు గెల్చుకుందనేది ఆ ప్రొఫెసర్ వాదన. ఆయన పేరు సవ్యసాచి దాస్. హర్యానా అశోకా యూనివర్సిటీలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య వెనుకడుగు" పేరిట తన పరిశోధన పత్రాలను 2023లోనే ఆయన బయటపెట్టారు. ఆ సంచలన పరిశోధన సారాంశం ఏంటంటే.. ఆ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయాలు చాలానే సాధించింది. పోటీ తీవ్రంగా ఉన్న 59 స్థానాల్లో.. 41 స్థానాలను కైవసం చేసుకుంది. ఆ ఎన్నికలల్లో బీజేపీ తక్కువ మెజారిటీతో గెలిచిన నియోజకవర్గాల్లో ఓటర్ల వృద్ధి రేటు.. ఓడిన నియోజకవర్గాలతో పోల్చితే సగటున 5% తక్కువగా ఉంది. అందుకే దీనిని వ్యూహాత్మక డాటా మేనిప్యులేషన్‌కి సంకేతంగా సవ్యసాచి తన పరిశోధనల్లో పేర్కొన్నారు. అయితే.. అప్పటి ఓటర్ డాటా, పోలింగ్ సరళి ఆధారంగా జరిగిన పరిశోధన లెక్క ప్రకారం.. బీజేపీకి ఆ 30 స్థానాలు మాత్రమే రావాల్సి ఉంది. అంటే ఆ అదనపు 11 స్థానాలు ఓట్ చోరీతోనే గెలిచిందని అనే గణాంకాలతో ఆయన ప్రస్తావించారు. ఓట్ చోరీ– ఇలా జరిగి ఉండొచ్చు..

ఓటర్ డాటాను ఓ పద్ధతి ప్రకారం మేనిపులేషన్ చేయడం అంటే.. ఓటర్ జాబితా నుంచి పేర్లను తొలగించడం, అందునా ప్రత్యేకించి ముస్లిం ఓట్లను తొలగించడం, అలాగే.. పోలింగ్‌బూత్‌ల వద్ద ఓటింగ్ శాతం తగ్గించే చర్యలు తీసుకోవడం లాంటి అంశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. ఇక ప్రత్యేకించి.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఇది జరిగిందనే విషయాన్ని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఓటింగ్ శాతం డేటాలో అసమానతలు గణనీయంగా ఎక్కువగా కనిపిం చడాన్ని ప్రముఖంగా ప్రస్తావించారాయన. ఆ రాష్ట్రాల సివిల్ సర్వీస్ అధికారుల బలహీనమైన పర్యవేక్షణ వల్ల ఇది జరిగిందని "ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య వెనుకడుగు" పరిశోధన పత్రం పేర్కొంది. ఈ మానిప్యులేషన్ ప్రభుత్వ ఏర్పాటును మార్చకపోయినా.. (బీజేపీకి మేజిక్ ఫిగర్ కంటే ఎక్కువే సీట్లే వచ్చాయి..) ప్రజాస్వామ్య నైతికతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తిందని ప్రొఫెసర్ సవ్యసాచి ఆ నివేదికలో అభిప్రాయపడ్డారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 303 లోక్‌సభ సీట్లు గెలిచి సింగిల్ డిజిట్ అతిపెద్ద పార్టీగా అవతరించింది. మిత్రపక్షాల సీట్లతో కలిపి 353 కాగా.. రెండోసారి వరుసగా నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే సర్కార్‌ను బీజేపీ ఏర్పాటు చేసింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 52 సీట్లతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేల్చిన ఆటంబాంబ్‌తో ఓట్ల దొంగతనం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. గతేడాది ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో(ప్రత్యేకించి కర్ణాటక మహదేవ్‌పురలో లక్ష నకిలీ ఓట్లు), మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను మోసం చేయడానికి బీజేపీతో ఎన్నికల కమిషన్‌తో కుమ్మక్కైందని..ఇప్పుడు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అదే వ్యూహాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపిస్తున్నారు.

## కిశ్త్‌వాడ్‌లో 60కు చేరిన మృతులు

దిల్లీ, కిశ్త్‌వాడ్:

జమ్మూకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్ జిల్లాలో ఆకస్మిక వరదల కారణంగా మృతిచెందినవారి సంఖ్య శుక్రవారం 60కు చేరింది. వందమందికి పైగా తీవ్రంగా గాయపడినట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. ఇప్పటికీ 69 మంది ఆచూకీ తెలియకపోవడంతో వారి కోసం రెండోరోజూ యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు కొనసాగాయి. పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300 మంది సైనికులు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. చశోతీ గ్రామ పరిస్థితిపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాలతో ప్రధాని మోదీ ఫోనులో మాట్లాడి ఆరా తీశారు. బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ల సహాయక చర్యలను నిలిపివేశారు. శిథిలాల నుంచి వెలికితీసిన మృతదేహాలను గుర్తించేందుకు బాధిత కుటుంబాలకు వాట్సప్ ద్వారా ఫొటోలు పంపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటిదాకా 30 మందిని గుర్తించారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. చండీగఢ్ నుంచి ప్రత్యేక వైద్యబృందం ఇక్కడికి చేరుకోనుంది. మచైల్ మాత ఆలయాన్ని దర్శించేందుకు వచ్చిన వందలాది మంది భక్తులు చశోతీ గ్రామానికి ముందున్న హమోరీ, మచైల్ గ్రామాల్లో చిక్కుకుపోయారు. చుట్టుపక్కల గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని, మొబైల్ ఫోన్లు పనిచేయనందున యాత్రికులను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారులు చెప్పారు. ఉగ్రరూపం దాల్చిన చీనాబ్ నదిలో కనీసం 10 మంది మృతదేహాలు తేలియాడటం తాము చూసినట్లు కొందరు గ్రామస్థులు తెలిపారు. నదీతీరంలో 8 మృతదేహాలను స్థానికులంతా కలిసి సామూహికంగా ఖననం చేశారు. "కిశ్త్‌వాడ్ ఆకస్మిక వరదల్లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకొన్నట్లు భావిస్తున్నా. కొందరు అధికారులు వెయ్యి కూడా దాటొచ్చని చెబుతున్నారు. ఇది తీవ్ర విషాదకరమైన క్షణం" అని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు.

## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత

చెన్నై:

నాగాలాండ్ గవర్నర, బీజేపీ మాజీ ఎంపీ ఎల్ గణేశన్(80) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.. శు క్రవారం సాయంత్రం చెన్నై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆగస్టు 8వ తేదీన తలకు తగిలిన గాయంతో ఆస్పత్రిలో చేరిన ఆయన.. కన్నుమూశారు. అప్పట్నుంచి స్పృహకోల్పోయిన గణేషన్.. తిరిగి కోలుకోలేదు. ఆయన అంత్యక్రియలు టీ నగర్‌లోని ఆయన ఇంటి వద్ద నిర్వహించనున్నారు. గణేశన్ భౌతికాయాన్ని రాజకీయ నాయకులు, బంధువులు సందర్శనార్థం రేపు(శనివారం, ఆగస్టు 16వ తేదీ) ఆయన ఇంటివద్ద ఉంచనున్నారు. 1945, ఫిబ్రవరి 16వ తేదీన తంజావూర్‌లో ఆయన జన్మించారు. ఆయన యువకుడిగా ఉండగానే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు ఆకర్షితుడైన లా గణేషన్.. తండ్రి, అన్నల బాటలోనే నడిచారు. అలా 1970లో ఫుల్‌టైమ్ ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా ఎంపికయ్యారు.

1991లో బీజేపీలో చేరిన ఆయన.. తమిళనాడు రాష్ట్ర యూనిట్‌కు ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించబడ్డారు. తమిళనాడులో బీజేపీ ఎదుగుదలలో ఆయన కీలక పాత్ర వహించారు. ఆపై 10 ఏళ్ల తర్వాత గణేశన్ బీజేపీ జాతీయ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. బీజేపీకి జాతీయ స్థాయిలో వైస్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన సేవలందించారు.

2016లో మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎంపికయ్యారు. 2021, ఆగస్టు 27వ తేదీన మణిపూర్ గవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్న లా గణేశన్... 2023, ఫిబ్రవరి 19వ తేదీ వరకూ పని చేశారు. అదే సమయంలో జూలై 2022 నుంచి నవంబర్ వరకూ పశ్చిమబెంగాల్ రాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. 2023 ఫిబ్రవరి నుంచి నాగాలాండ్ గవర్నర్‌గా సేవలందిస్తున్నారు. ఈ క్రమంలోనే గాయంతో ఆస్పత్రి పాలైన ఆయన... 2025, ఆగస్టు 15వ తేదీన మృతిచెందారు.

# దేశానికి రక్షణగా.. 'మిషన్ సుదర్శన్ చక్ర'

న్యూఢిల్లీ

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం.



**ప్రధాని ప్రసంగంలోకి కీలక అంశాలు..**

"దేశంలో హైపవర్డ్ డెమోగ్రఫీ మిషన్‌ను అమలుచేయనున్నాం. దేశంలో అవకాశాలు చొరబాటుదారులు లాక్కోకుండా చూడటమే దీని లక్ష్యం. ముఖ్యంగా ఆదివాసీల భూములను చొరబాటుదారులు లక్ష్యంగా చేసుకొంటున్నారు. ఇకపై వారి ఆటలు సాగనీయం"

"రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 ఏళ్లుగా దేశానికి సేవ చేస్తోంది. వారి అంకితభావానికి నా సెల్యూట్"

"తూర్పు భారత్‌లో ప్రదేశాలను దేశంలోని మిగిలిన భాగాలతో సమానంగా అభివృద్ధి చేస్తాం"

"మన రైతులకు వ్యతిరేకంగా ఉండే ఎలాంటి విధానాలకైనా నేను ఓ గోడలా అడ్డం పడతాను"

"ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద ప్రైవేటు రంగంలో మొదటి ఉద్యోగం తెచ్చుకొన్నవారికి రూ.15,000 అందజేస్తాం"

"మన వ్యాపారులు దేశీయ ఉత్పత్తులను బోర్డులపై రాసి ప్రదర్శించాలని కోరుకుంటున్నాను"

"సముద్రంలో సహజవనరులు, గ్యాస్, చమురు అన్వేషణకు వీలుగా నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రారంభించనున్నాం"

"శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర దేశానికి గర్వకారణం. గగన్‌యాన్ మిషన్ కోసం భారత్ వేగంగా సిద్ధం అవుతోంది. భవిష్యత్తులో సొంతంగా స్పేస్ స్టేషన్ కూడా ఏర్పాటుచేసేందుకు ప్లాన్ చేస్తోంది"

**ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి..**

**టారిఫ్‌ల వేళ మోదీ కీలక వ్యాఖ్యలు**

దేశవ్యాప్తంగా ప్రజలు 79వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై జాతీయజెండాను ఆవిష్కరించారు. అమెరికా సుంకాల బెదిరింపుల నేపథ్యంలో పౌరులను ఉద్దేశిస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. 'చరిత్రను లిఖించాల్సిన సమయం ఇది. మనం ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవాలి. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తక్కువ ధర, అధిక నాణ్యత అని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఆర్థిక స్వార్థం పెరుగుతోంది. మన లక్ష్యాలను చేరుకోవడానికి ముందుకుసాగాల్సిన సమయం ఇది' అని మోదీ పేర్కొన్నారు. మన శక్తిని ఇతరులను తక్కువ చేసి మాట్లాడటంలో వృథా చేయకూడదని సూచించారు. మనల్ని మనం బలోపేతం చేసుకోవడంపై దృష్టిసారించాలన్నారు. దేశంలోని వ్యాపారులు, దుకాణదారులు స్వదేశీ ఉత్పత్తుల అమ్మకాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మన పురోగతిని గమనిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలతో మార్పులు అవసరమైతే తెలియజేయాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలను సహించేది లేదన్నారు. రైతులు మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో తోడ్పడతారన్న మోదీ.. అన్ని సందర్భాల్లో వారికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

**అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు**

ఇంధనం విషయంలోనూ దేశాన్ని స్వయంసమృద్ధి వైపు నడిపించాల్సి ఉందని మోదీ పేర్కొన్నారు. సోలార్, గ్రీన్ హైడ్రోజన్ వైపు దేశం నడవాల్సి ఉందన్నారు. అణుఇంధనం వైపు కూడా దేశం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అణు విద్యుత్‌లో ప్రైవేటు పెట్టుబడులను కూడా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. డీజిల్, పెట్రోల్ దిగుమతులపై రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొత్త ఇంధనాల అభివృద్ధితో పెట్రోలియం దిగుమతులు తగ్గించాలనేది లక్ష్యమన్నారు. దిగుమతులు తగ్గితే స్వయంసమృద్ధి సాధ్యమని, నేడు ప్రపంచమంతా కీలక ఖనిజాల చుట్టే తిరుగుతోందన్నారు.

**స్వాతంత్ర్య ప్రసంగాల్లో.. మోదీ మరో రికార్డు**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు. అత్యధిక సమయం స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేసిన ప్రధానిగా మోదీ ఘనత సాధించారు. ఈ రోజు జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం.. 103 నిమిషాల పాటు ఏకధాటిగా ప్రసంగించారు. గతేడాది ఇదే రోజున 98 నిమిషాల పాటు మాట్లాడారు.

**దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త పథకం: ప్రధాని మోదీ**

దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని.. ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరపున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు చెప్పారు.

**ఒకప్పుడు తిండిగింజల కోసం..**

"అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదు" అని పీఎం స్పష్టం చేశారు.

**త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు**

"స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50–60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయి" అని మోదీ వివరించారు.

**జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు**

"అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయి. సామాన్యులకు కొత్త జీఎస్టీ సంస్కరణలు దీపావళి కానుకగా ఇస్తాం. సామాన్యులపై భారాన్ని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

**సింధూ జలాలపై చర్చల ప్రసక్తే లేదు.. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ**

ఎన్నో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండుగ అన్న ఆయన.. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగిరే సమయమన్నారు. ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయజెండా ఎగురవేసిన అనంతరం జాతినుద్దేశించి ప్రసంగించిన మోదీ.. సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం ఇది అని అన్నారు.

ఆపరేషన్ సిందూర్‌తో సమాధానం..

"ఉగ్రవాదం మానవాళి మనుగడకే ముప్పు. పహల్గాంలో మతం పేరుతో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం. యావత్ దేశం ఆగ్రహంతో రగిలిపోయింది. దానికి సమాధానంగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టి శత్రువును ఊహించని రీతిలో దెబ్బకొట్టాం. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుంది. లక్ష్యం, సమయం ఎంచుకునే స్వేచ్ఛ త్రివిధ దళాలకే ఇచ్చాం. అణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదనే విషయాన్ని తేల్చి చెప్పాం. నీరు, రక్తం కలిసి ప్రవహించవని మళ్లీ చెబుతున్నా. సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదు. వాటిని భారత భూభాగానికి మళ్లించాలన్న ఆలోచనలో మార్పు లేదు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు వాటిని తరలిస్తాం. వాటిపై సంపూర్ణాధికారం భారత్‌ది, భారత రైతులది మాత్రమే. ఆ ఒప్పందం పునరుద్ధరణ ఇక ఎప్పటికీ జరగదు. దీనిపై ఎప్పటికీ చర్చల ప్రసక్తే లేదు" అని ఎర్రకోట వేదికగా పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ స్పష్టంచేశారు.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక



# ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్. ఆగస్టు 15. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తాహ సీల్దార్ మీరాబాయి, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయలాలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ముత్యాల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ అలివేలు, పశు వైద్య కార్యాలయంలో పశు వైద్యులు జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితమే స్వాతంత్రమని, వారి త్యాగఫలాన్ని మన



భారతీయులందరూ ఇప్పుడు ఆనందంగా అనుభవిస్తున్నామని, స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎల్లవేళలా దేశ సేవకు, ప్రజా సేవకు




సంసిద్ధులై ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ

మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోషిక ఐలయ్య




**తుర్కయంజల్,ఆగస్టు 15, ప్రభాత సూర్య:** మహనీయుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకోవాలని తాజా మాజీ కౌన్సిలర్ కోషిక ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ 22వార్డ్ పరిధిలోని శ్రీ సాయినగర్ కాలనీ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ కౌన్సిలర్ కోషిక ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగంతోనే మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, సాయినగర్ కాలనీ అధ్యక్షుడు కామిశెట్టి రమేష్, ఎం మురళి, టి మమత, బి వెంకటేష్, కె కేశవులు,కీర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేషధారణలో విద్యార్థి ఆఫ్ఫాన్




**చౌటుప్పల్, ఆగష్టు 15,( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కృష్ణవేణి హై స్కూల్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేషధారణలో సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన విద్యార్థి ఆఫ్ఫాన్ ను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం...

## హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో... రెపరెపలాడిన మువెన్నెల జెండా

-విద్యార్థుల దేశభక్తి గీతాలతో మార్మోగిన వేడుకలు
-సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన చిన్నారులు
-అంబరాన్ని తాకిన 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు
-స్వాతంత్ర్య సమరయోధుల త్యాగగాథలను గుర్తు చేసిన ఉపాధ్యాయులు



**గార్లదిన్నె, ఆగష్టు 15( ప్రభాత సూర్య):** లోలూరు గ్రామం నందు హర్ష టయోటా షోరూం ఎదురుగా ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలును ఘనంగా నిర్వహించారు . ముందుగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సీ.ఈ.ఓ ప్రతాప్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీఈవో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ...రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు, ప్రజలకు వివరించలనే ఆలోచన దృక్పథం గొప్పదని అన్నారు. రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ , నిరుపేద ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు రాజ్యాంగాన్ని రచించారు అని, పరిపాలనకు, ప్రజలకు రాజ్యాంగం దిక్సూచి అని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వివక్షతను రూపుమాపడానికి రాజ్యాంగంతోనే సాధ్యం అయిందని అన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని చదివి విలువలను తెలుసుకొని నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని పాఠశాల సీఈఓ అన్నారు . ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ కార్యక్రమంలో భాగంగా ఆటలు, వ్యాసరచనలు, వకృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గర్వపడే ఉపన్యాసాలతో నృత్యాలు, దేశభక్తి గేయాలతో దేశ వైభవాన్ని ప్రతిబింబించి స్టూడెంట్ చూపురులకు అబ్బుర పరిచారు. ఈ కార్యక్రమంలో జి.ఎం రామసుబ్బారెడ్డి ,సీఈఓ ప్రతాప్ రెడ్డి , ఏజీఎం శంకర్ నారాయణ , ప్రిన్సిపాల్ ఈశ్వర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం 106 డివిజన్ లోని వివిధ కాలనీలు మరియు ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గోపునగర్, నెహ్రూ నగర్, ఆర్.జి.కె కాలనీ, లింగంపల్లి, తారా నగర్, పాపిరెడ్డి కాలనీ, హెచ్.సి.యూ, గచ్చిబౌలిలి వంటి ప్రాంతాలలో జరిగిన ఈ వేడుకలకు గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసారు. తరువాత మసీద్బండ సర్కిల్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మారబోయిన రవి యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఎగురవేసారు. ఈ సందర్భంగా మారబోయిన ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం అని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం, ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని



అన్నారు. దేశ పురోగతికి దోహదపడే సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టాన్ని గౌరవించడం, తోటి వారికి సహాయపడటం, దేశ ప్రజల కోసం మంచి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేద్దామన్నారు. మన దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ.. బాధ్యతాయుతమైన పౌరులుగా ఉంటూ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలందరికీ తెలియచేసారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ర్యాంకు కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

లిప్రభాత సూర్యా ప్రతినిధి, (మర్రిగూడ)

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో ఏర్పడిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ చేతులమీదుగా విద్యార్థులకు అందించారు... ప్రదామ బహుమతి 5000 రూపాయలు దాత తిరిగి శ్రవణ్ గిరి గౌడ్, ద్వితీయ నగదు బహుమతి మూడువేల రూపాయలు దాత గుమ్మడికొండ సిద్ది రెడ్డి, తృతీయ నగదు బహుమతి 2000 రూపాయలు దాత శ్రవణ్ కుమార్ విద్యార్థులకు నగదు రూపంలో ప్రోత్సహకాన్ని అందించారు.. అనంతరం విద్యార్థులు ఉన్న లాలెడ్జిని గుర్తించడం కోసం స్కిల్స్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించి ప్రధామ ద్వితీయ తృతీయ బహుమతులను రాంజీ నాయక్ గొట్టిముక్కుల ప్రకాష్ మిర్యాల రంజిత్ కుమార్ మోడల్ తో పాటు షీల్డ్ ని



బహుకరించారు.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కల శ్రీనివాస్, మాజీ ప్రధానోపాధ్యాయులు జగత్ రెడ్డి, ఉపాధ్యాయులు మాస బాలరాజు, రేవతి, హేమావతి, కృష్ణయ్య, రమణ, సుమన, వేదవతి, తదితరులు పాల్గొన్నారు...

## చౌటుప్పల్ కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


**చౌటుప్పల్.ఆగస్టు 15. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక కేంద్రం వలిగొండ రోడ్డులోని జూనియర్ సివిల్ కోర్టులో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ మహంతి వైష్ణవి చేతుల మీద జాతీయ జెండా ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎందరో త్యాగాల పోరాట ఫలితంగా భారతదేశానికి వచ్చిన స్వాతంత్ర ఫలాలు అందరికీ అందాలని, దేశ సమగ్రతని, సార్వభౌమాధికారాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరుల మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి జల్ల రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, స్పోర్ట్స్ కల్చర్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం,లేడీ రిప్రజెంటేటివ్ నకరికంటి జ్యోతి,కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూంపాషా,



మాజీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్,వాకిటి నరసింహారెడ్డి, ముత్యాల సత్తిరెడ్డి, తాడూరి పరమేష్, కానుగు వెంకటయ్య, గంగాదేవి రవీందర్, పాల పరమేష్, చామట్ల జంగయ్య, శ్రీశైలం, శ్రీకాంత్, మేడి సత్యనారాయణ,గోపాల్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పెబ్బేరు ఆగస్టు 15 ప్రభుత్వ సూర్య** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెబ్బేరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ దగ్గర ఎస్ఐ యుగేందర్ రెడ్డి,



ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడిఓ రోజా రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీ గౌడ్, ప్రెస్ క్లబ్ కార్యాలయం దగ్గర ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు. మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో షేక్ మున్నా,ఎంఈవో జయరాములు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్. గౌని కోదండరాంరెడ్డి,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ త్రివర్ణ పతాకాన్ని అవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలో విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు తమ వేషాదరణతో అందరిని ఆకట్టుకున్నారు. పలువురు విద్యార్థులు మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, మదర్ థెరిసా, భరతమాత, ఆంబేద్కర్ వంటి వేషధారణలలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఊరేగింపును ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ప్రజలు, విద్యార్థుల్లో స్వాతంత్ర్య దినోత్సవం స్ఫూర్తిని నింపాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయా ఉపాధ్యాయులు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని 108 మియాపూర్ డివిజన్ పరిధిలోని జె. పి నగర్ లో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు పారిశుద్య కార్మికులతో కలసి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరినీ స్మరించుకుని వారికి జోహార్లు అర్పించారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎం ఆర్ కే చౌదరీ, చెకూరిరాము, రామరావు, వి ఆర్ కే రాజు, యు. రమణయ్య చౌదరి, వి.ఆర్.కె చౌదరి, జి హెచ్ ఎం సి కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన బోధనలు జరగాలి..

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో స్థానిక నిరుపేద కుటుంబాలకి చెందిన విద్యార్థులు చదువుకు దూరం కావద్దనే సంకల్పంతో తన సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపీపీఎస్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ , ఎల్కేజీ, యూకేజీ క్లాస్సేస్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎంఈఓ వెంకటయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో చెట్ల మొక్కలను పాఠశాల ఆవరణలో కార్పొరేటర్ నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ , ఎల్కేజీ , యూకేజీ క్లాస్సేస్ ప్రారంభం అనేది ఒక ఉత్తేజకరమైన,



చారిత్రాత్మకమైన సందర్భమని, పాఠశాల యొక్క లక్ష్యాలు, విలువలు మరియు భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకుని విద్యార్థులకు మెరుగైన బోధనలు చేయాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఎంపీపీఎస్ పాఠశాలను అభివృద్ధి పరచాలని, ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ హెచ్ఎం పాండు రంగరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శ్రీకళ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, రోటరీ క్లబ్ వినోద్, దిగ్విజయ్, స్థానిక మహిళలు చంద్రకళ, సుజాత, భాగ్యలక్ష్మి, కమల, కళ్యాణి, రాములమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం
టీజీ క్యాబ్ వైస్ ఛైర్మన్,డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య




**తుర్కయంజల్, ఆగస్టు 15, ప్రభాత సూర్య:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం ప్రధాన కార్యాలయంలో టీజీ క్యాబ్ వైస్ ఛైర్మన్,డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య జాతీయ జెండాను ఎగురవేసి సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం సొసైటీ బ్యాంకు ఆవరణం లో తెలంగాణ ప్రభుత్వం పాక్స్,డీసీసీబీ పి.ఐ.సి.చైర్మన్‌ల పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగించిన సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కొత్తకుర్మ సత్తయ్య,డైరెక్టర్లు తో కలిసి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కయాంజల్ సొసైటీ వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మా రెడ్డి,సామ సంజీవ్ రెడ్డి,చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ,చెక్క సుధాకర్, కొంద్రు శ్రీనివాస్,సెక్రటరీ వై.రాందాస్, సిబ్బంది సిరిబాబు,ప్రభాకర్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బంది సేవలు మరువలేనివి

తుర్కయంజల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి




**తుర్కయంజల్,ఆగస్టు 15, ప్రభాత సూర్య:** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది సేవలు మరువలేనివని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కార్మికులకు రెయిన్ జాకెట్లను అమరేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. వారికి సరైన సదుపాయాలు అందజేయడం మన బాధ్యత అని తెలిపారు. కార్మికులు చేస్తున్న సేవలకు వారిని ఎంత గౌరవించినా, ఎలాంటి సత్కారం చేసినా తక్కువేనని అన్నారు. శానిటేషన్ సిబ్బంది ఒకరోజు పనిచేయకపోయినా పట్టణం అస్తవ్యస్థంగా మారే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో సిబ్బంది ప్రాణాలకు తెగించి పనులు చేస్తారని అన్నారు. రెయిన్ జాకెట్లు అందజేయడం వల్ల వారికి కొంత ఉపశమనం దక్కే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ వినయ్,బాలరాజు ఎన్విరాన్ మెంట్ ఇంజినీర్ సురేష్, మున్సిపల్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,ప్రవీణ్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి ఊర బోనాల ఉత్సవాలు

ఏ తన సొంత ఖర్చులతో బోనాల ఉత్సవాల నిర్వహణ
లిసిలివేరు విష్ణు

**ప్రభాత సూర్య ప్రతినిధి: (మర్రిగూడ)** ?? మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి ఊర బోనాల ఉత్సవాలను యువనాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యువనాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు బొడ్రాయి మరియు ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు ఆయన తన సొంత ఖర్చులతో ఊర బోనాలను నిర్వహించడం జరిగింది ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉత్సావాలను జరుపుకోవాలని కొరారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు గ్రామ వీధులలో ఊరేగింపుగా ఆటపాటలతో బోనాల ను తీసి అమ్మవారికి సమర్పించారు . ఈ కార్యక్రమం లో . గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ



**తుర్కయంజల్,ఆగస్టు 15, ప్రభాత సూర్య:** తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధి తుర్కయంజాల్ 21వార్డ్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ ఫేజ్ 2 అధ్యక్షుడు చెవుల దశరథ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మెత్తరి అశోక్,చందు,బొమ్మరాజు సత్తయ్య,వెంకట్ రెడ్డి,గంజేందర్, శ్రీనివాస్ చారి, ప్రవీణ్ గౌడ్, వెంకటేష్ గౌడ్,రవీందర్ రెడ్డి, బొజ్జి రెడ్డి, సాయి రెడ్డి,సాయి ,శివ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, చిలువేరు బిక్షం, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, బొడ్డుపల్లి గాలయ్య,గడ్డం పెంటయ్య, పాశం కృష్ణ, ఎడ్ల సత్తయ్య, రాసాల వెంకటేష్, ఉప్పల శ్రీను, చిలువేరు ముత్యాలు, పాలకూర్ల సతీష్, చింతకింది ఉష,ఎర్రోళ్ల లింగస్వామి, చిలువేరు శంకర్, చందు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గట్టుప్పల్‌లో క్లస్టర్ పాఠశాలల రూపకల్పన ప్రారంభం

మౌలిక సదుపాయాల అభివృద్ధికి శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి కసరత్తు



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 15** మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించిన ఆయన, ఇప్పుడు మౌలిక సదుపాయాల అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా 43 క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మొదటగా మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ రోజు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళి కలిసి గట్టుప్పల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం, అలాగే పద్మశాలి కాలనీ సమీపంలోని పల్లె ప్రకృతి వనం వద్ద ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ప్రతి పాఠశాలను టెన్ ప్లస్ టు స్థాయికి తగిన మౌలిక సదుపాయాలతో, సహజ వెలుతురుతో, తక్కువ నిర్వహణ ఖర్చుతో, వాస్తు ప్రకారం నిర్మించాలనే ఆలోచన వ్యక్తం చేశారు. “పాఠశాల భవనాలు చూసినప్పుడు దేవాలయాలలోకి వచ్చిన అనుభూతి కలగాలి. ట్రెడిషనల్, హిస్టారికల్ శైలిలో నిర్మాణాలు ఉంటాయి” అని రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు. ప్రతి మండల కేంద్రంలో 1000 మంది విద్యార్థులు చదివేలా సదుపాయాలు కల్పించి, విద్యా ప్రమాణాలను పెంచడం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

## జనగామ జిల్లా కేంద్రంలో జాతీయ జెండాను ఎగరవేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

జనగామ జిల్లా కేంద్రంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న
ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**జనగామ, ఆగష్టు 15( ప్రభాత సూర్య):** జనగామ జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గం నుంచి భారీ కాన్వాయ్ తో జనగామ జిల్లా కేంద్రానికి చేరుకుని జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కొమ్మురి ప్రతాపరెడ్డి తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియం లో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బీర్ల అయిలయ్య పాల్గొన్నారు..ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ పాషా ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. ఆ తర్వాత విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు వీక్షించారు, వేడుకల్లో ఏర్పాటు చేసిన కాలనీ చూసారు. ఉత్తమ పనితీరును కనబరిచిన ఉద్యోగులకు పురస్కారాలు అందజేశారు..ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలు పనుల పైన సందేశాన్ని అందజేశారు.

## శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**తుర్కయంజాల్,ఆగస్టు 15, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మాన్నెగుడ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్‌లో గాంధీ గ్లోబల్ క్లబ్ ఫ్యామిలీ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించబడిన 1,500 ప్రత్యేక గాంధీ విగ్రహాల ప్రదర్శన కార్యక్రమంలో ఒక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ గాంధీ విగ్రహాల ప్రదర్శనను స్కూళ్లలో నిర్వహించడం ద్వారా మహాత్మా గాంధీ యొక్క గొప్పతనం వారి విలువలను ఈ తరం పిల్లలకు ప్రేరణగా చేయాలనే ఉద్దేశ్యం ఉందని తెలిపారు. ఈ అర్థవంతమైన కార్యక్రమానికి వేదికను సిద్ధం చేసినందుకు స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఒకే స్కూల్ లో 1,500 విగ్రహాలను ప్రదర్శించిన సందర్భంగా, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కో–ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ స్కూల్ నిర్వాహకులకు ప్రత్యేక మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్లోక ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ చింతల సంగమేశ్వర గుప్తా,స్కూల్ సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. భారతి నగర్ 111 డివిజన్ ఎమ్.ఐ.జీ.దగ్గర బిజెపి111 డివిజన్ ప్రెసిడెంట్ రజిని, సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి ఇతర బిజెపి నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందా రెడ్డి, నారాయణ, శరత్ కుమార్, జనార్దన్ రెడ్డి, ఎల్లారెడ్డి, రాములు, లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, యాదయ్య, శ్రీశైలం యాదవ్, బండి యాదగిరి, కనకరాజు, దామోదర్ చారి, స్వప్న సింగ్, గీత, రాజేశ్వరి, రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, సాయి వెంకట హర్ష మరియు ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ.. భారతదేశాన్ని పరాయిపాలనలో నుండి విముక్తి చేయడానికి ఎందరో స్వాతంత్ర సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేశారు. అటువంటి ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కొనియాడారు. బిజెపి పాలనలో గత పది సంవత్సరాలుగా భారత్ ఎంతో శక్తివంతమైన దేశంగా మారిందని, భారత్ త్వరలో మోడీ నాయకత్వంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని, 2047 వికసిత్ భారత్ కోసం కృషి చేయాలని వికసిత్ భారత్ మన అందరి లక్ష్యం అని, మోదీ నాయకత్వంలో భారత దేశ రక్షణలో వెనక్కి తగ్గేది లేదు అని దానికి ఆపరేషన్ సింధూరం ఒక ఉదాహరణ అని తెలిపారు. ఆ మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి మనస్ఫూర్తిగా నివాళులు అర్పించారు.

## మర్రిగూడలో ఘనంగా 79వ స్వాతంత్ర వేడుకలు



**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** నల్గొండ జిల్లా,మర్రిగూడ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... స్వేచ్ఛ మానవత్వం, ప్రజాస్వామ్యం రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతున్న దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించిన దేశ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ మండల ప్రజలందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం మిఠాయిలు చాక్లెట్లు బిస్కెట్స్ పంపించేశారు.. ఈ కార్యక్రమంలో కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు...

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ

మాజీ కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్



**తుర్కయంజల్,ఆగస్టు 15, ప్రభాత సూర్య:** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని తాజా మాజీ కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ 19వార్డ్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు మస్కు జంగయ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాజా మాజీ కౌన్సిలర్ నారని కవిత హాజరై విద్యార్థులకు ప్లేట్ల డొనేట్ చేసి విద్యార్థులకు అందజేశారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జయేందర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,లక్ష్మారెడ్డి, జీవన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో ఆధ్వర్యంలో

సాంస్కృతిక కార్యక్రమాలు అలరించిన చిన్నారులు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి గీతాలు,ఉపన్యాసాలు, దేశభక్తి గీతాలపై నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కర చారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి ఫలితాలను సంపాదించి ఉన్నత స్థాయికి ఎదగాలని మన భారతదేశం స్వాతంత్రం కొరకు పోరాడిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకొని భారతదేశాన్ని ఇంకా ఉన్నత స్థాయిలో నిలపాలని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15( ప్రభాత సూర్య):** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గుండమల్ల సతీష్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కట్ట గాలీభ్ రోషన్, గుండమల్ల రమేష్, మల్లేష్, శ్యామ్ ప్రసాద్,కట్ట నర్సింగ్ రావు,బౌరేష్,మందుగుల శీను,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ బహుమతులు




**తుర్కయంజాల్,ఆగస్టు 15, ప్రభాత సూర్య:** గత ఏడాది 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన ముగ్గురు విద్యార్థులకు నగదు అందజేశారు. టెన్త్‌లో మొదటి స్థానంలో నిలిచిన కరాడి దీపికకు రూ.10వేలు, కానుగుల హాసిని, కాడ్లే అభిజిత్ కు రూ.5వేల నగదు ప్రోత్సాహకాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, లయన్స్ క్లబ్ ప్రతినిధి సామ భీంరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. అనంతరం సామ భీంరెడ్డి మాట్లాడుతూ చిన్నారులు బాగా చదివి ఉన్నతస్థానాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శంకరయ్య, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అంజిరెడ్డి, బాలరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య, పి హెచ్ ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

విద్యార్థులు దేశ ఔనత్యాన్ని చాటే స్థాయికి ఎదగాలి
విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలను సాధించాలి
టెన్త్ లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు
తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి




**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 15, ప్రభాత సూర్య:** మహనీయుల త్యాగాలు ఎప్పటికీ వృధా కానివ్వమని, మహనీయుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకోవాలని తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తే అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని అన్నారు. శుక్రవారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టిఅన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగంతోనే మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. స్వాతంత్ర సమరయోధులు పట్టు వదలకుండా రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చి బ్రిటిష్ వారు తలదించుకునేలా చేశారని గుర్తు చేశారు. అప్పటినుండి మన భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా చరిత్ర పుటలల్లో నిలిచిపోయిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాఠశాలలో 10 జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.10 వేలు, 9కి పైగా జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.5 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఉన్నతమైన ఫలితాలు తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నించాలన్నారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి విన్నవించి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రయత్నిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని దేశ ఔనత్యాన్ని ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు బాబులాల్, రవీంద్రబాబును శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు చెందిన మొత్తం 600 మంది విద్యార్థులకు మునావర్ ఫెరోజ్ సర్వీసెస్ ఏజెన్సీ సంస్థ ప్రతినిధ ఎంఏ సలీం స్వీట్లు పంచారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**చౌటుప్పల్.ఆగస్టు 15. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ కార్యాలయంలో సీఐ విజయ్ మోహన్ శుక్రవారం జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎందరో త్యాగమూర్తులు త్యాగ ఫలితమే ఈ స్వాతంత్రమని, వారి త్యాగ ఫలాన్ని మన భారతీయులందరూ ఇప్పుడు ఆనందంగా అనుభవిస్తున్నామని, స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎల్లవేళలా దేశ సేవకు, ప్రజా సేవకు సంసిద్ధులై ఉండాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్.ఆగస్టు 15. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సీఐ మన్మథ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు త్యాగ ఫలితమే ఈ స్వాతంత్రమని, వారి త్యాగ ఫలాన్ని మన భారతీయులందరూ ఇప్పుడు ఆనందంగా అనుభవిస్తున్నామని, స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎల్లవేళలా దేశ సేవకు, ప్రజా సేవకు సంసిద్ధులై ఉండాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్.ఆగస్టు15. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989 -90 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ కు శుక్రవారం అందజేసీ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ మాట్లాడుతూ... తాము చదివిన పాఠశాల పట్ల ప్రేమాభిమానాలతో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులను ఆయన అభినందించారు. ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులలో సోమరాజు, నారని రమేష్, నారని నరేష్, వనం భాస్కర్, అంబటి విజయ్ కుమార్, నామని నరసింహ, తాటి వెంకటేష్, బత్తుల దశరథ, బడుగు సంతోష్ కుమార్, నీలం సత్యనారాయణ, అప్పిడి చంద్రశేఖర్ రెడ్డి, ఎండి లాయక్ అలీ, దోర్నాల శ్రీరాములు, ఎం వెంకటేష్, గోశిక రవికుమార్, పోలోజు రాజు, యాదయ్య లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పోలోజు రాజు, పోలోజు శ్రీనివాస్ చారి, పల్చం రవి, చింతల సాయిలు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

-పదిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి
-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్



**చౌటుప్పల్.ఆగస్టు 15. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం మూడవ వార్డులోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య విద్యార్థులకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు , ద్వితీయ బహుమతిగా 2000 రూపాయలు, మిగతా విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున నగదును, ఐడి కార్డులను వారి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు వచ్చే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, జనసేన మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్, కోమటిరెడ్డి మాధవరెడ్డి, పర్నే అంజిరెడ్డి,బత్తిని దాసు, కడారి ఐలయ్య, అధ్యాపకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు....



**చందానగర్ ప్రభాత సూర్య** పీజేఆర్ స్టేడియం చందానగర్ దగ్గర స్పందన సేవా సంస్థ,రామొస్ మానవ హక్కుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన రామొస్ మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ చైర్మన్ తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో యోదుల త్యాగఫలం ఈ స్వతంత్రం.. దేశాన్ని బానిస సంకెళ్ళ నుంచి విముక్తి చేయడానికి ప్రాణాలను సైతం లెక్కచేయని విరులందరినీ మనం స్మరించుకోవాల్సిన సమయం ఇది ఆత్యాగధనులు, స్ఫూర్తిప్రధాతలను గౌరవించుకుంటూ దేశ నవనిర్మాణంలో భాగస్వాములవడం మనందరి బాధ్యత. ప్రపంచపటంలో భారత్ ను సర్వతోముకాభివృద్ధి దిశగా అడుగు లేయించడంలో అండగా నిలవాలని కోరుకుంటూ మనకు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినప్పటికీ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉన్నాయి కాబట్టి ప్రజలందరిని చైతన్యవంతం చేసి వారికి హక్కులపై అవగాహన కల్పించడంలో రామొస్ మానవ హక్కుల ఫౌండేషన్ ముందుండాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో రామొస్ మానవ హక్కుల ఫౌండేషన్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ స్పందన సేవా సంస్థ చైర్మన్ కొమ్ముల శ్యాము, గజిరే లాలూ ప్రసాద్, బేకరీ ఆనంద్, బేగారి చెన్నయ్య, షేక్ సలీం,అలిగే వినోద్, అబ్బురబోయిన రవి, కోళ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ ఆగస్టు 15 ప్రభాత సూర్య** నల్లగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మంత్రి జిల్లా ప్రజలకు తన సందేశం ద్వారా వినిపించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం,నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,అదనపు ఎస్పీ రమేష్, ఏసిపి మౌనిక, జిల్లా సీనియర్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వృధా కానివ్వం

– రవికుమార్ యాదవ్



**మియాపూర్ ప్రభాత సూర్య :**?మన స్వాతంత్ర్య పోరాటం కేవలం ఒక పోరాటం కాదు. అది లక్షలాది మంది జీవితాల త్యాగాల నుంచి పుట్టిన అద్భుతమైన చరిత్ర. 79 వా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరులు త్యాగాల పునాదుల మీదనే మనం ఈ స్వతంత్ర భారతావనిని నిర్మించుకోవాలని రవికుమార్ యాదవ్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొండాపూర్, మాదాపూర్, వివేకానంద నగర్, కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ హైదర్ నగర్ ,మియాపూర్, మక్తా హాఫేజ్ పేట్,,గచ్చిబౌలి డివిజన్ లలో స్వాతంత్రపు వేడుకలు పాల్గొని నియోజకవర్గ ప్రజలకు , తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నాగుల్ గౌడ్, రాఘవేందర్ రావు, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, మాణిక్ రావు, జే.శ్రీను, రాము, డివిజన్ అధ్యక్షులు, మహిళా మోర్చా, ఓ బి సి మోర్చా, యువ మోర్చా, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ శిల్పారామం లో ఘనంగా 79వ స్వతంత్ర వేడుకలు



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో ని శిల్పారామం లో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జి. కిషన్ రావు స్పెషల్ ఆఫీసర్ శిల్పారామం వారు జండా వందనం చేసారు.సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య గురువర్యులు శ్రీ మిథున్ శ్యామ్ శిష్య బృందం భక్తి స్మిత, ధర్షితాశ్రీ , హర్షిత రెడ్డి, జ్యోత్స్న, ప్రగతి, సహస్ర సౌమ్య, సాక్షి అశోక్ లు పుష్పాంజలి, గణేశా స్తుతి, ఆనంద నర్తన, వర్ణం, అమ్మ ఆనంద దయాని, తిల్లాన అంశాలను ప్రదర్శించారు. గోపిక, శివగంగ, మనీష, మేఘ విజయం, శ్రీలక్ష్మి బృందం మోహినియాట్టం లో చొల్లికెట్టు, పదం, తిల్లాన , దేశభక్తి గీతం పై ప్రదర్శించి మెప్పించారు.

## మియాపూర్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జగదీశ్వర్ గౌడ్
ఆధ్వర్యం వహించిన యలమంచి ఉదయ్ కిరణ్...



**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ ప్రాంగణం దేశభక్తి ఉత్సాహంతో మార్మోగింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, మియాపూర్ జనరల్ సెక్రటరీ శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు దేశ గౌరవం, సాంస్కృతిక ఐక్యత, సామాజిక సమగ్రతకు ప్రతీకగా నిలిచాయి. ప్రధాన కార్యక్రమంలో టీ.పి.సి.సి. జనరల్ సెక్రటరీ మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ జగదీశ్వర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలను ఐక్యత, నిజాయితీ, దేశసేవా విలువలను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన ప్రేరణాత్మక ప్రసంగం హాజరైన ప్రతి ఒక్కరి హృదయాలను దేశభక్తి జ్వాలతో నింపింది. వేడుకలకు వృద్ధులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, విద్యార్థులు, యువ నాయకులు, జిహెచ్ఎంసి కార్మికులు సహా ప్రజలు విశేషంగా హాజరయ్యారు. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని అందరూ కలసి స్మరించుకోవడం ఈ వేడుకల ప్రత్యేకతగా నిలిచింది. ఈ వేడుకలు కేవలం స్వాతంత్ర్యాన్ని స్మరించుకోవడమే కాకుండా, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి పట్ల సమాజం యొక్క అంకితభావాన్ని మరింతగా బలపరిచాయి.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి




**నల్గొండ ఆగస్టు 15 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సమీపంలో నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పాలకవర్గ పదవి కాలం ఆరు మాసాలు పెంచిన సందర్భంగా శుక్రవారం డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన డిసిసిబి కార్యాలయ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలకవర్గంతో పాలాభిషేకం చేసి మాట్లాడారు. రైతుల సంక్షేమం మరియు వారి శ్రేయస్సు కొరకే పనిచేస్తుందని తెలిపారు. ఆరు మాసాలు పొడిగించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఉత్తంకుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, రాజరత్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రోవ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్.ఆగస్టు15. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ ఎస్ లక్ష్మి లు విద్యార్థులకు స్వాతంత్రం సిద్ధించిన విధానాన్ని తెలియజేశారు. దేశ నాయకులు, భారతమాత వేషధారణలో విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు ఆకట్టుకున్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామని చెందిన మార్యల లింగయ్య సతీమణి కళమ్మ ఇటీవలే మృతి చెందింది. వారు నిరుపేద కుటుంబానికి చెందిన వారిగా గుర్తించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 25 వేల రూపాయలు, చిలకరాజు జ్యోతి ఇటీవలే అనార్యోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 10 వేల రూపాయలు పేదల పెన్నిధి జన హృదయ నేత చలమల్ల కృష్ణ రెడ్డి సహకారంతో కార్యకర్తలు నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు బోయ నర్సింహ, మహిళ సంగం అధ్యక్షురాలు దూడల సక్కు బాయ్,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ మాజీ చేర్మెన్ వెనుముల జగన్ రెడ్డి, చలమల్ల యువసేన అధ్యక్షులు శ్రీరామోజు హరికుమార్, కాంగ్రెస్



సీనియర్ నాయకులు పగిళ్ళ శ్రీను,గ్రామస్థులు కట్టెల మల్లేష్,కట్టెల సత్తయ్య,చిలకరాజు శివ, చిలకరాజు అనిల్, చర్లపల్లి యాదయ్య, చిలకరాజు రాంబాబు, మర్యాల శ్రీను, చిలకరాజు ఆంజనేయులు, పగిల్ల సురేష్ , తదితరలున్నారు

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్.ఆగస్టు15. ప్రభాత సూర్య:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు దేప శ్యాంసుందర్ జాతీయ జెండాను ఎగరవేసి, సంఘ సభ్యులతో కలిసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా దేప శ్యాంసుందర్ మాట్లాడుతూ సంఘ సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, ఉపాధ్యక్షుడు రాచర్ల ఈశ్వర్, కార్యవర్గ సభ్యులు కంచర్ల మధుసూదన్, దౌడి రాజు, ఎల్లంకి దిలీప్, సీనియర్ సభ్యులు అత్తపురం భూపాల్ రెడ్డి,బొంతల ఓంప్రకాష్, ఈడుదుల ఐలయ్య, మునుకుంట్ల నర్సింహా గౌడ్, మల్కాజిగిరి బాబు, బుర్ర ముత్యాలు గౌడ్, దేపి నాగేష్, పబ్బు శ్రీనివాస్



గౌడ్, దౌడి యాదగిరి, ఈడుదుల మస్తాన్, మొగిలి మహేందర్, నెళ్ళికంటి హరిప్రసాద్, నాగేష్, అశోక్, బాబు, వేంకటేష్, కేశవ్, పరమేష్, శివ కుమార్ గౌడ్, లింగస్వామి, విజయ్, గణేష్, సైదులు, శ్రీకాంత్ శివ చారి, సాయి నేత, నరేష్, శివ క్రిష్ణ, సాయి, అరుణ్. అభి.బాలు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకం ఆవిష్కరణ

బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్

**నల్గొండ ఆగస్టు 15 ప్రభాత సూర్య** నల్లగొండ పట్టణంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్యదినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు నల్గొండలోని పెద్ద గడియారం సెంటర్లో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ శుక్రవారం అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన అనంతరం జాతీయ పతాకం ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా మనం స్వతంత్ర ఫలాలు అనుభవిస్తున్నామని చెప్పారు. గత 78 ఏళ్ళలో మన దేశం అన్ని రంగాలలో పురోగతి సాధించిందని చెప్పారు. ఇంకా సాధించాల్సింది ఎంతో ఉందని వివరించారు. అందరికి సమాన అవకాశాల విషయంలో ఇంకా వ్యత్యాసాలు ఉన్నాయని చెప్పారు. అన్ని వర్గాలకు స్వతంత్ర ఫలాలు అందినప్పుడే నిజైన స్వాతంత్రం అని వివరించారు. స్వతంత్ర ఫలాలు మారుమూల గ్రామ స్థాయి ప్రజల వరకు అందించేలా మన పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ నాయకులు సభ్యులు స్వతంత్ర దినోత్సవం స్పూర్తితో మరింత ఉత్సాహంగా ఈ




సంవత్సరం కార్యకలాపాలు నిర్వహించి సమాజానికి సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుచ్చర్ల సత్యనారాయణ, రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పర్వతాలు యాదవ్, యాదగిరి గౌడ్, సమాచార హక్కు పరిరక్షణ సమితి నాయకులు చిత్రం నరేష్, తదితరులు పాల్గొన్నారు

## క్లస్టర్ పాఠశాలల అభివృద్ధికి ఆర్కిటెక్ట్ తో కలిసి ప్రభుత్వ పాఠశాల పరిశీలన

పాఠశాల భవనాలు దేవాలయాలు గా ఉండాలి

ప్రతి పాఠశాలను సర్వే చేసి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవాలి

ట్రెడిషనల్, హిస్టారికల్ భవనాల లాగా పాఠశాల భవనాలు ఉండాలి

ప్రతి మండల కేంద్రంలో అభివృద్ధి చేసే ఈ పాఠశాలలో 1000 మంది విద్యార్థులు చదివేల మౌలిక సదుపాయాల కల్పన

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపూర్, ఆగష్టు 15( ప్రభాత సూర్య ):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు... ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల పైన పలుమార్లు సమీక్షలు నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మౌలిక సదుపాయాల కల్పన తప్పనిసరి అని నిర్ణయానికి వచ్చారు... దీంట్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 43 క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు...మొదటగా మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి హైదరాబాద్ కు నారాయణపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థలాన్ని పరిశీలించారు.. ప్రతి పాఠశాలను సర్వే చేయించి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాలని, పాఠశాల భవనాలను చూస్తే దేవాలయాలు గా ఉండాలని, మండల కేంద్రాలలో నిర్మించే







క్లస్టర్ పాఠశాల ట్రెడిషనల్ హిస్టారికల్ భవనాల లాగా ఉండేలా ప్రణాళికలు రూపొందించబో తున్నామన్నారు... ఈ క్లస్టర్ పాఠశాలల్లో సహజ వెలుతురు ఉండేలా, మెయింటెనెన్స్ ఫ్రీ ఉండేలా నిర్మాణాలు ఉంటాయని... వాస్తు ప్రకారం నిర్మించే ఈ భవనాలలోకి వస్తే దేవాలయాలలోకి వచ్చే ఫీలింగ్ కలగాలని అభిప్రాయపడ్డారు.. మండల కేంద్రాలలో అభివృద్ధి చేసే ఈ క్లస్టర్ పాఠశాలల ను ఆర్కిటెక్ట్ మురళి కి దగ్గరుండి చూయించి పలు సూచనలు చేశారు రాజగోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెప్పులు కుట్టే వికలాంగ వ్యక్తితో జాతీయ జెండావిష్కరణ.



**సంస్థాన్ నారాయణపూం ఆగష్టు 15( ప్రభాత సూర్య):**"చెప్పులు కుట్టువాని సేవకు ఈ దేశం అప్పు పడ్డది" అని గుఱ్ఱం జాషువా గారన్నట్లు ఆ చెప్పులు కుట్టే వికలాంగ వ్యక్తితో జాతీయ జెండావిష్కరణ చేయించి గౌరవించుకోవడం జరిగింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండలం సర్వేల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ముందు గ్రామ మాదిగ విద్యార్థి, యువజనుల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండావిష్కరణ కార్యక్రమం గ్రామంలో చెప్పులు కుట్టే వికలాంగ వ్యక్తి కట్టెల రమేష్ తో నిర్వహించి గౌరవించుకోవడం జరిగింది. 79 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులపై ఇంకా అనేకమైన అవమానాలు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. మహనీయులు కలగన్న అవమానాలు, అసమానతలు, దోపిడీ పీడనలు లేని నిజమైన స్వతంత్ర భారతం కోసం అందరం కలిసి కట్టుగా ముందుకెళ్లాలని రాజ్యాంగ ఫలాలు అందరికి న్యాయంగా దక్కాలని ఈ సందర్భంగా విద్యార్థి యువజనులు కోరారు. ఈ కార్యక్రమంలో కట్టెల లింగస్వామి, పండి రాకేశ్, కట్టెల ప్రదీప్, బోయ అనిల్, కట్టెల ప్రశాంత్, కట్టెల విజయ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందబోతుంది

స్వాతంత్రం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు

స్వతంత్ర ఫలాలను బావి భారత పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, ఆగష్టు 15(ప్రభాత సూర్య):** 79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మునుగోడు నియోజకవర్గం నలుమూలల నుండి నుండి హాజరైన కార్యకర్తలు నాయకులు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. మన కోసం మనం ఎంత ఆలోచిస్తామో దేశం కోసం కూడా ఆలోచించి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి. మన ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందించాలి. ప్రతి ఒక్కరూ కర్తవ్యం గా మనకోసం మన దేశం కోసం పని చేసినట్లయితే రాబోయే రోజుల్లో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుంది. దేశ స్వాతంత్రం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. దేశ భవిష్యత్తు బాలలపైనే ఉంది బాలలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉంది. స్వాతంత్ర ఫలాలను భావిభారత పౌరులకు అందించాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరి పైన ఉంది. ఈ కార్యక్రమం లో మునుగోడు నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాలుగోన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హమాలీలకు బట్టలు పంపిణీ చేసిన

మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్



**రామడుగు, ఆగష్టు 15( ప్రభాత సూర్య):** రామడుగు మండలం గోపాలరావుపేట వ్యవసాయ మార్కెట్ లో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా అవిష్కరణ చేసి అనంతరం మార్కెట్ లోని 70 మంది హమళిలకు బట్టలు పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పిండి సత్యం రెడ్డి, మార్కెట్ సుపర్ వైజర్ రాజేశం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజి ఎంపిపి జవ్వాజి హరిష్, దేశరాజుపల్లి మాజి సర్పంచ్ కోల రమేష్, గోపాల్ రావుపేట ఎంపిటిసి ఎడవెల్లి నరేందర్ రెడ్డి, డైరక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మార్కెట్ సిబ్బంది హమళిలు తదితరులు పాల్గోన్నారు.

## రజక సంఘ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య వేడుకలు



**సంస్థాన్ నారాయణపూర, ఆగష్టు 15(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాని ఆవిష్కరించిన అధ్యక్షులు ఉప్పల వెంకటేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతమాత స్వేచ్ఛ వాయువుల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి అన్నారు, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం ఆకాంక్షిస్తూ రజక సంఘం సభ్యులకు, పెద్దలకు 79 వ స్వాతంత్ర జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి వెంకటేష్, ఏపూరి గోపాలు, ఏపూరి బిక్షపతి, లింగంపల్లి నరసింహ, రాచకొండ రాహుల్, ఉప్పల మణిదీప్, ఏపూరి యోగి, ఉప్పల ప్రణయ్, ఉప్పల బన్నీ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల భవనాలు దేవాలయాలలా ఉండాలి

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి మరో ముందడుగు...

ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవాలి

ట్రెడిషనల్, హిస్టారికల్ భవనాల లాగా ప్రభుత్వ పాఠశాల భవనాలు ఉండాలి...

ఆర్కిటెక్ట్ మురళితో కలిసి చౌటుప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శన

ఎల్లగిరిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహావిష్కరణ...

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.ఆగస్టు15. ప్రభాత సూర్య:** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల భవనాలు దేవాలయాలను తలపించేలా ఉండాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను క్లస్టర్ పాఠశాలల అభివృద్ధికి హైదరాబాద్ కు చెందిన ఆర్కిటెక్ట్ మురళితో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి పాఠశాలను సర్వే చేసి టెన్ ప్లస్ టు కి విద్యార్థులకు సరిపడే మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రతి పాఠశాల ట్రెడిషనల్, హిస్టారికల్ భవనాల లాగా ఉండాలన్నారు. ప్రతి మండలం కేంద్రంలో అభివృద్ధి చేసే ఈ పాఠశాలలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు శ్రద్ధగా, ఏకాగ్రతతో చదువుకునేలా మౌలిక సదుపాయాల కల్పనకు రూపకల్పన జరుగుతుందన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో మూడు క్లస్టర్ పాఠశాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల పైన పలుమార్లు సమీక్షలు నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మౌలిక సదుపాయాల కల్పన తప్పనిసరి అని నిర్ణయానికి వచ్చారు. దీంట్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 43 క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళి తో కలిసి చౌటుప్పల్ మండల కేంద్రంలోని చిన కొండూరు రోడ్ లో వున్న జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ క్లస్టర్ పాఠశాలల్లో సహజ వెలుతురు ఉండేలా, మెయింటెనెన్స్ ఫ్రీ ఉండేలా నిర్మాణాలు ఉంటాయన్నారు. వాస్తు ప్రకారం నిర్మించే ఈ భవనాలలోకి వస్తే దేవాలయాలలోకి వచ్చిన అనుభూతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కలగాలని అభిప్రాయపడ్డారు. మండల కేంద్రాలలో అభివృద్ధి చేసే ఈ క్లస్టర్ పాఠశాలలను ఆర్కిటెక్ట్ మురళికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దగ్గరుండి చూయించి పలు సూచనలు చేశారు. అనంతరం చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# గట్టుప్పల్ మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా



**గట్టుప్పల్, ఆగస్టు 15: ప్రభాత సూర్య** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్ర బస్టాండ్ సెంటర్‌లో విద్యార్థులు, పోలీసులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, గ్రామ ప్రజలతో కూడిన ర్యాలీ తీశారు అనంతరం మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు గట్టుప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎం. సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, "డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగం లేదా సరఫరా చేసే వారెవరూ ఉపేక్షించబడరు" అని హెచ్చరించారు. అనంతరం ఎస్సై ఎం సంజీవరెడ్డి కి చిన్నారి కలిసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపింది మండల తహసీల్దార్ కే. రాములు కార్యాలయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ, "ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మన స్వాతంత్ర్యం. వారి త్యాగాలను స్మరించుకోవడమే ఈ రోజు ఉద్దేశ్యం" అన్నారు. గట్టుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అమృత దేవి జెండా ఆవిష్కరించి, "మహానుభావుల త్యాగం లేకపోతే ఈ రోజు మనకు స్వాతంత్ర్యం ఉండేది కాదు" అని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ కే. రాములు, ఎస్సై ఎం. సంజీవరెడ్డి, ఎంఈఓ అమృత దేవి, మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మాజీ సర్పంచ్ నామం జగన్నాథం, మాజీ ఎంపీపీ అవ్వారి గీత, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.

**గోదావరిఖని :** గోదావరిఖనిలోని కృష్ణవేణి పాఠశాల అడ్డగుంటపల్లి లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకొని కృష్ణవేణి పాఠశాలలో, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల ను సమర్పించి తరంతరం జాతీయ పతాకమును ఎగరవేయడం జరిగినది. డైరెక్టర్ శ్రీ శ్రీమతి మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మా కృష్ణవేణి సంస్థలలో ఏ ఐ టెక్నాలజీ విజయవంతంగా సాగుతున్నందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించడం జరిగినది . తరగతి వారీగా విద్యార్థులకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగినది. విద్యార్థులు ఉపన్యాసాలు కూడా ఇవ్వడం జరిగినది మరియు విద్యార్థులు దేశభక్తి నాయకుల వేషధారణలో కూడా పాల్గొనడం జరిగినది. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో దేశభక్తిని ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పార్టీ మారడంలేదు

పైలట్ రోహిత్ రెడ్డి

**వికారాబాద్ :** ఇటీవల తన పలు మీడియాలలో , పత్రికలలో తాను పార్టీ మారుతున్నట్లు వచ్చిన కథనాలను వికారాబాద్ జిల్లా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విదేశాల నుంచి వీడియోలను రిలీజ్ చేశారు. గువ్వల బాలరాజును తాను పంపిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను కూడా పార్టీ వీడుతున్న దానిపై కూడా మండిపడ్డారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని తెలియజేశారు.

## పంట పొలాలలో కెమికల్ జలాలు

రైతుల ధర్నా

**సంగారెడ్డి జిల్లా :** బొంతపల్లి పారిశ్రామిక వాడలో కెమికల్ జలాలు ఎరులై పారుతున్నాయి. గత మూడురోజులగా కురుస్తున్న వర్షానికి వర్షపు నీటితో కలిపి రసాయన జలాలను మైత్రి డ్రగ్స్ పరిశ్రమ యాజమాన్యం బయటకు వదిలింది. కెమికల్ జలాలతో వదలడంతో చుట్టుపక్కల ఉన్న పంట పూర్తిగా పాడయిపోయింది

# తాండూరులో ఘనంగా 79 స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**తాండూర్:** తాండూర్ మండలంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ సంబరాలు జరిగాయి. ఉ దయం నుండే స్వతంత్ర దినోత్సవ వేడుకలకై చిన్న పెద్ద తేడా లేకుండా సమయాత్తం అవడం కనిపించింది. ఈ సందర్భంగా పలు పాఠశాలల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు దేశభక్తి నినాదాలతో హోరెత్తించారు. స్వతంత్రం సిద్ధించి 79సంవత్సరాలు కావస్తున్నందున ఒకింత నూతన ఉత్సాహంతో సంబరాలు జరుపుకోవడం మనకు కనిపించింది. అదేవిధంగా పలు కార్యాలయాల్లో సైతం జెండాలు ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల్ స్పెషల్ ఆఫీసర్ అంజయ్య జెండా ఆవిష్కరణ చేయగా తాండూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో సీఐ దేవయ్య,తాండూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కిరణ్ కుమార్,మాదారం పోలీస్ స్టేషన్లో ఎస్సై సౌజన్య, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జ్యోత్స్న ,మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారి సుష్మ,ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి మల్లేశం, ప్రభుత్వ ఆసుపత్రి కేంద్రంలో మండల వైద్యధికారి జాన్సీ రాణి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో దత్తుమూర్తి,విద్య భారతి పాఠశాలలో పాఠశాల వ్యవస్థాపకులు సురభి ఆగమరావు, శరత్ కుమార్,ఐబీ కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండి ఈసా,ఐబీ కేంద్రంలో జనతా పార్టీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్, మోడీ నగర్లో జనతా పార్టీ సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి,లయన్స్ క్లబ్ కేద్రంలో అధ్యక్షుడు దేవరకొండ రాజన్న,కేంద్రంలో ఆటో స్టాండ్ లో మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు అభిబ్, ఐబీ కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు దత్తుమూర్తి, తాండూర్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత లు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల పోరాటల ఫలితమే స్వేచ్ఛా స్వాతంత్ర్యం అని,దేశ భవిష్యత్తు కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి బ్రిటిష్ పాలకుల సంకెళ్ల నుండి విముక్తి కలిగిన రోజని, స్వాతంత్ర్య దినోత్సవం యావత్తు దేశానికి గొప్ప పండుగ రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ కల్పన,ఆర్ ఐ లు ఇజాజుద్దీన్, పద్మజా, ఏపిఎం శ్యామల,సీసీ సరిత,మండల ప్రజాప్రతినిధులుపూసల ప్రణయ్ కుమార్,సాలిగామ బాణయ్య, శిరంగ్ శంకర్,సల్వాజ్ మహేందర్ రావు ,సూరం రవీందర్ రెడ్డి ,రత్నాకర్ రావు,దత్తుమూర్తి ,దత్తాత్రేయరావు ,పురుషోత్తం గౌడ్,శంకర్ గౌడ్,ఎల్క రామచందర్ ,మసాడి శ్రీరాములు ,శ్రీదేవి,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పెట్టం విష్ణుకళ్యాణ్,మండల యూత్ జనరల్ సెక్రెటరీ అరుణ్ కుమార్,యూత్ టౌన్ ప్రెసిడెంట్ సింగారావ్ శ్రీధర్,తాండూర్ మండల్ ఎన్ఎస్ యూఐ జనరల్ సెక్రెటరీ కోహిల్ పటేల్, వెంకటస్వామి, సాగర్ ,రెహమాత్ ఖాన్,మసాడి తిరుపతి, దామోదర్, జనార్ధన్, తిరుపతి, కాంపెల్లి చిన్నయ్య, అబుసాద్,నవీన్,పులగం తిరుపతి, రామగౌని మహీధర్ గౌడ్, పాగిడి చిరంజీవి ,ఏముర్ల ప్రదీప్ సంగర్ష్ శీతల్ ,పుట్ట కుమార్, సురేష్,మల్లేష్, విఘ్నేష్, రాజయ్య, రాజేశం,మండల లయన్స్ కేశెట్టి సంతోష్ కుమార్, ఠాకూర్ ఉమ్రావ్ సింగ్, రౌతు వెంకటేశం,మొగిలి ,మలయ్య మద్ది బోయిన వెంకటేశం,రాజశేఖర్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ




**తుర్కయంజల్, ఆగస్టు 15, ప్రభాత సూర్య:** తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ 19వార్డ్ పరిధిలోని విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రాయబండి గోపాల్ చారి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ చారి, చంద్రశేఖర్ చారి, నాగరాజు చారి, బాల చారి, శ్రీనివాస్ చారి, స్వర్ణలత, సునీత, వీరబ్రహ్మం, శ్రవణ్ కుమార్,వేణుగోపాల్ చారి, సూర్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## చీరల అలంకరణతో దర్శనమిచ్చిన వాసవి మాత



**పెబ్బేరు. ఆగస్ట్ 15 ప్రభుత్వ సూర్య** శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు పసుపు రంగ చీరల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకాలు, మహా మంగళహారతి నీరాజన కార్యక్రమాలను ఆలయ అర్చకులు కిట్టు స్వామి నిర్వహించారు. అనంతరం 180 పసుపు రంగు చీరలతో విశేషంగా అలంకరించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను సైతం అమ్మవారికి అలంకరించారు. సాయంత్రం మహిళలు అమ్మవారి వద్ద లలితా సహస్ర పారాయణం, కుంకుమార్చన, పల్లకీసేవ, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## ట్రినిటీ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చౌటుప్పల్.ఆగస్టు 15.ప్రభాత సూర్య** చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో, జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ... విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలన్నారు. స్వాతంత్రం కోసం జాతీయ నాయకులు చేసిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే దేశ స్వాతంత్ర్యం

భారత ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యానికి ప్రతీక స్వాతంత్ర్యం

మార్కండేయ నగర్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కోట జగదీష్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మన దేశానికి స్వాతంత్రం అని భారత ప్రజల స్వేచ్ఛకు ప్రజాస్వామ్యానికి ప్రతీక స్వాతంత్ర దినోత్సవం అని కోట జగదీష్ అన్నారు. శుక్రవారం మార్కండేయ నగర్ కాలనీ లో ఘనంగా జాతీయ జెండా నిర్వహించడం జరిగింది. రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ లో జాతీయ జెండాను కోట జగదీష్ ఎగురవేశారు. జాతీయ జెండా ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్ర బోస్, బాలగంగాధర్ తిలక్, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ఎందరో మహనీయులు తెల్లదొరల పాలనకు చరమగీతం పాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన భారతమాత స్వేచ్ఛ వాయువులను పీల్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దె కృష్ణ, గద్దె యాదగిరి, వీడెం రమేష్, కోట శ్యామ్ కుమార్, వర్కల చందు, శిరం దాస్ నరేందర్, కోట పవన్, ముషం నరేష్, మామిడి శెట్టి శ్రీనివాస్, తిరుర్ నగర్ లక్ష్మణ్, శిరం దాస్ ప్రభాకర్, యాదగిరి, భాస్కర్, ఉడుత సురేష్, మధు గౌడ్, కాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటం

-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని:** భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటమని, ఎందరో త్యాగాలకు ప్రతీక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో త్యాగాలకు ప్రతీక మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు. అహింస సిద్దాంతాన్ని నమ్మి ఏకతాటిపై నడిపించిన గాంధీ కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారన్నారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారనీ అన్నారు. స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.